ANDHRA JYOTHI

17 MAY 2020

## క్వారంటైన్‌కు వెళ్లడానికి ఇష్టమైతేనే దరఖాస్తు చేసుకోవాలి

» మంత్రి మల్లాడి కృష్ణారావు

యానాం, మే 16: ఇతర ప్రాంతాలనుంచి యానాం వచ్చే వారు ప్రభుత్వ క్వారంటైన్‌కు వెళ్లడానికి ఇష్టపడితేనే దరఖాస్తు(ఈపాస్) చేసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. పరిపాలనాధికారి కార్యాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్వారంటైన్‌కు సంబంధించిన పలు అంశాలు చర్చించారు. రెడ్‌జోన్ నుంచి వచ్చినవారికి తప్పనిసరిగా కోవిడ్ పరీక్ష నిర్వహించిన అనంతరం ప్రభుత్వ క్వారంటైన్‌కు తరలిస్తామన్నారు. ఆరెంజ్, గ్రీన్‌జోన్ నుంచి వచ్చిన వారికి కోవిడ్ లక్షణాలుంటే పరీక్షలు నిర్వహిస్తామన్నారు. యానాంనుంచి పలువురిని ప్రత్యేక బస్సులో హైదరాబాద్ పంపించామని, యానాంవాసులు ఆ బస్సులో శనివారం అర్ధరాత్రి ఇక్కడకు వస్తారన్నారు.

## ఓఎన్జీసీ సహకారంతో కిట్లు పంపిణీ

యానాం, మే 16: యానాం నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఓఎన్జీసీ సహకారంతో నిత్యావసర కిట్లు పంపిణీ చేస్తామని ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. శనివారం ఓఎన్జీసీ ప్రతినిధులు నేతృత్వంలో ఆయన ప్రజలకు ఆ కిట్లు అందజేశారు. తొలివిడత 4000 కిట్లు యాంనాం శివారు సావిత్రినగర్, గిరియాంపేట, దరియాలతిప్ప, దొమ్మేటిపేట ప్రాంతాల్లో పంపిణీ చేశామన్నారు. మరో విడతలో 19000 కుటుంబాలకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఓఎన్జీసి ఈడీ అరవింద్ మార్బులే, మాల్లిక్, ఆర్ఎస్ రామారావు పాల్గొన్నారు. స్థానిక యాత్రగారెన్స్ నివాసులు రూ.1.10లక్షలతో సమకూర్చిన నిత్యావసర వస్తువులను ఆశా వర్కర్లు, పారిశుధ్య సిబ్బందికి మల్లాడి అందజేశారు. ప్రముఖ వ్యాపారవేత్త మదునురి సతీష్‌రాజు సమకూర్చిన కూరగాయలను మల్లాడి పంపిణీ చేశారు.

PRAJA SAKTHI

17 MAY 2020

## క్వారంటైన్ కేంద్రాల్లో మంత్రి తనిఖీలు

యానాం : యానాంలో ఏర్పాటు చేసిన క్వారంటైన్ కేంద్రాలను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కష్ణారావు శనివారం తనిఖీ చేశారు. కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి , తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 550 మందిని క్వారంటైన్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. కేంద్రాల్లో ఆహార నాణ్యతపై ఫిర్యాదులు రావడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

యానాం : పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కష్ణారావు పిలుపుమేరకు ప్రముఖ వ్యాపారవేత్త ముదునూరు సతీష్ రాజు 1300 కుటుంబాలకు కాయగూరల కిట్లు సమకూర్చారు. మంత్రి మల్లాడి కష్ణారావు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదుకుంటున్న దాతలకు కతజ్ఞతలు తెలిపారు. సతీష్ రాజును ఆయన అభినందించారు.

Indian Express

17 MAY 2020

## ONGC donates essential commodities

Kakinada: ONGC, Kakinada has come forward to donate essential commodities worth ₹1 crore in a phased manner. Puducherry Health Minister Malladi Krishna Rao distributed essentials sponsored by ONGC, Kakinada at Savitri Nagar in Yanam on Saturday. The minister inspected quarantine centres and directed the officials to provide quality food to the inmates. ONGC Asset Manager of EOA & HPHT assets, Kakinada, Arvind Morbale, along with GM (HR) D Malik, DGM (HR) RS Rama Rao and others were present.

17 MAY 2020 SAKSHI 17 MAY 2020

# 'పుదుచ్చేరి-యానాం' బస్సు సర్వీసు కొనసాగించాలి



పుదుచ్చేరి నుంచి యానాం వచ్చిన పీఆర్టీసీ బస్సు

యానాం: ప్రస్తుతం తిరుగుతున్న పుదుచ్చేరి-యానాం బస్సు సర్వీసులను కొనసాగించాలని పలువురు విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ రాజకీయపార్టీలు, స్థానికులు కోరుతున్నారు. శనివారం స్థానిక ఆర్ఏఓ ఆఫీసు వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ రాజధాని పుదుచ్చేరి నుంచి యానాం 813 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. అక్కడికి బస్సు నడిపితే అక్కడ వైద్య, ఇంజినీరింగ్ తదితర విద్యలను అభ్యసించే వందలాది మంది యానాం విద్యార్థులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, జిప్‌మెర్ వంటి ఆసుపత్రులకు వెళ్లే కేన్సర్ వ్యాధిగ్రస్తులకు, పుదుచ్చేరిలో స్థిరపడిన యానాంకు చెందిన వేలాది మందికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం పుదుచ్చేరి వెళ్లాలంటే యానాం నుంచి సామర్లకోట వెళ్లి అక్కడ నుంచి రైలుమార్గంలో చెన్నై ఎగ్మూర్ స్టేషన్‌కు వెళ్లి అక్కడ నుంచి మళ్లీ బస్సులో సుమారు 200 కిలోమీటర్లు మూడున్నర గంటలు బస్సు ప్రయాణం చేయాల్సివస్తోందని వివరించారు. ఇలా ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న తమ కష్టాలు తీరేవిధంగా ప్రభుత్వం ఆలోచించాలని వారు కోరారు. ప్రస్తుతం పుదుచ్చేరిలో ఉంటున్న యానాం కార్మికులను, విద్యార్థులను పుదుచ్చేరి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (పీఆర్టీసీ)లో తీసుకువచ్చారు. బస్సు ప్రయాణం తక్కువ సమయంలోనే గమ్యస్థానానికి చేరుతున్నారని అన్నారు. ఈ విషయంలో మంత్రి మల్లాడి కృష్ణారావు చొరవ తీసుకోవాలని పలువురు కోరారు.

## క్వారంటైన్ కేంద్రాల తనిఖీ



క్వారంటైన్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న మంత్రి మల్లాడి

యానాం: యానాంలోని క్వారంటైన్ కేంద్రాలను పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు శనివారం తనిఖీ చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిని స్థానికంగా ఏర్పాటు చేసిన క్వారంటైన్ కేంద్రాలకు తరలించారు. ఆ కేంద్రాల్లో 60 మంది ఉండగా, 550 మంది హోమ్ క్వారంటైన్‌లో ఉన్నారు. ఆహార నాణ్యతపై ఫిర్యాదులు రావడంతో ఆయన ఈ కేంద్రాలను తనిఖీ చేశారు. మంచి ఆహారాన్ని అందించాలని సిబ్బందిని హెచ్చరించారు.

## జీతాల్లో కోతకు ప్రణాళికలు

యానాం: యానాం, మాహే, కారైకల్, పుదుచ్చేరిల్లోని ఫ్రంట్‌లైన్ వర్కర్స్ మినహా మిగిలిన ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో కోత విధించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. శనివారం పుదుచ్చేరి సీఎం నారాయణసామి విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగుల జీతాల్లో కోత విధింపు నిర్ణయంపై ఉద్యోగ సంఘాల నేతలతో మాట్లాడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్విన్ కుమార్‌కు సూచించారు. లాక్‌డౌన్ ఫలితంగా రెవెన్యూ లేకపోవడం తదితర సమస్యలపై ఆయన మాట్లాడారు. ఇప్పటికే రెవెన్యూలోటు భర్తీ చేయాలని ప్రధాని, కేంద్ర ఆర్థిక, హోమ్ మంత్రిత్వశాఖలకు లేఖలు రాసినట్లు తెలిపారు.

## 600 కుటుంబాలకు..

యానాం: ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ(ఓఎన్‌జీసీ) సంస్థ సమకూర్చిన నిత్యావసర వస్తువులను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పంపిణీ చేశారు. నియోజకవర్గ శివారు దరియాల తిప్ప గ్రామంలో సుమారు 600 కుటుంబాలకు ఆయన పంపిణీ చేశారు.

17 MAY 2020
ANDHRA PRABHA
17 MAY. 2020

# ఇతర ప్రాంతాల్నుంచొచ్చిన వారు క్వారంటైన్‌కే

**యానాం, ప్రభన్యూస్ :** యానాం నియోజకవర్గంకు సంబందించి ఇతర ప్రాంతాలలో ఉన్న యానాం వాసులు వచ్చినట్టైతే వారిని ప్రభుత్వ క్వారెంటెన్‌కు తరలిస్తామని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. ఈ మేరకు యానాం పరిపాలనాధికారి కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా క్వారంటైనకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా రెడ్ జోన్ నుండి వచ్చిన వారు తప్పనిసరిగా కోవిడ్ పరీక్షా నిర్వహించిన అనంతరం వారిని క్వారంటైన్ చేయ్యడం జరుగుతుందన్నారు. క్వారంజైన్లో ఉండటానికి ఇష్టపడితేనే యానాం వచ్చేందుకు దరఖాస్తులు(ఈ పాస్) చేసుకోవలన్నారు. ఇక్కడకు వచ్చిన అనంతరం ఇంటికి వెళ్ళటానికి అవకాశం ఉండదని చెప్పారు. అదేవిధంగా యానాం నుండి పలువురిని హైదరాబాద్ తీసుకువెలి అక్కడ ఉన్న యానాం వాసులను ఒక ప్రత్యేక బస్సులో యానాంకు తీసుకొస్తామన్నారు.